క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

కదిరి అర్బన్: జీఓ 27 సవరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపినందుకు మండల పరిధిలోని సున్నపుగుట్టతండాలో మంగళవారం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి కాంట్రాక్ట్ ఉద్యోగులు పాలాభిషేకం చేశారు. పలువురు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం జీఓ 27 తీసుకువచ్చి తమకు న్యాయబద్ధంగా రావాల్సిన 100 శాతం వేతనాన్ని అడ్డుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ లింగాల కరుణాకర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు.

ఆవిష్కరణలు చేయాలి

ప్రశాంతి నిలయం: ఇంజినీరింగ్ విద్యార్థులు తమలోని నైపుణ్యాలను ఆధారంగా చేసుకుని నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలని చెన్నైకు చెందిన క్రెసెంట్ టెక్నోసాఫ్ట్ సీఈఓ మహేఆలం పేర్కొన్నారు. మంగళవారం సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో అద్వితీయ-2కే23 సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆలం మాట్లాడుతూ మార్కెట్‌లో ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు శాస్త్ర సాంకేతిక అంశాలపై పేపర్‌ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో సంస్కృతి డీన్ డాక్టర్ బాలకోటేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీని మోసగించిన బీజేపీ



ర్యాలీ చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

కనగానపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేసిందని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాటమయ్య ఆరోపించారు. మంగళవారం మామిళ్లపల్లి గ్రామంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రచారభేరీ నిర్వహించారు. వామపక్ష పార్టీ నాయకులు నాలుగు రోడ్ల కూడలి నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు మహదేవ, సీపీఐ, సీపీఎం మండల నాయకులు బాలరాజు, కదిరప్ప, గోవిందు, మహానంద, నాగరాజు, ముత్యాలు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి



జగనన్న కాలనీని పరిశీలిస్తున్న అధికారులు

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం గంగిరెడ్డిపల్లి, సాతార్లపల్లి, దిగువచెర్లోపల్లిల్లో ఏర్పాటవుతున్న జగనన్న కాలనీలను హౌసింగ్ అధికారులు సందర్శించారు. ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంగళవారం హౌసింగ్ డీఈ నాగరాజు, ఏఈ గౌస్‌మహమ్మద్ తదితరులు లబ్ధిదారులతో మాట్లాడారు. గంగిరెడ్డిపల్లి కాలనీకి సర్పంచ్ కామాక్షమ్మ సొంత బోరు బావి నుంచి నీళ్ల సరఫరా చేస్తుండడంతో అభినందించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ కన్వీనర్ల నియామకం



పతంజలి, హర్షవర్ధన్‌రెడ్డి, మల్లేశ్

పుట్టపర్తి: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుక్కపట్నం మండల బూత్ లెవల్ కన్వీనర్, కో-కన్వీనర్ల నియామకం పూర్తి చేశారు. కన్వీనర్‌గా బుక్కపట్నానికి చెందిన పతంజలి, కో-కన్వీనర్లుగా మదిరేలబైలుకు చెందిన హర్షవర్ధన్‌రెడ్డి, అగ్రహారం మల్లేశ్‌ను నియమించారు.

7న కంటి వైద్య శిబిరం

ధర్మవరం అర్బన్: మే 7న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నామని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాస్, కార్యదర్శి సుకుమార్ తెలిపారు. పట్టణంలోని స్వాతి క్లినిక్‌లో మంగళవారం కరపత్రాలను విడుదల చేశారు. కర్నూలుకు చెందిన శ్రీ చక్ర ఆసుపత్రి వైద్యుల సహకారంతో శిబిరాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. ఫౌండేషన్ కోశాధికారి రాధాకృష్ణ, క్యాంపు చైర్మన్ శీలా నాగేంద్ర, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు ఆధార్ క్యాంపులు

బత్తలపల్లి: మండలంలో రెండు రోజులు ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ కె.శ్రీదేవి తెలిపారు. 26న మాల్యవంతం, తంబాపురం, ఈదుల ముష్టూరు సచివాలయాల్లోనూ, 27న బత్తలపల్లి, తంబాపురం, ఈదుల ముష్టూరు సచివాలయాల్లో క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

• ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

కదిరి అర్బన్: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని యర్రదొడ్డి సచివాలయం పరిధిలో ఉన్న మీటేనాయక్‌తండా, బోడేనాయక్‌తండా, రాందాస్‌నాయక్‌తండా, వై, కొత్తపల్లి, నాగూరివాండ్లపల్లి, రొద్దంవారిపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గడపలో ప్రజలు చూపిస్తున్న ఆదరణ అంతా ఇంతా కాదన్నారు. ఇదంతా సీఎం ప్రజలకు చేసిన మేలుతోనే అన్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గడపను సందర్శిస్తున్నామన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలపై ఆరాతీస్తూనే మరొకవైపు సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని ముఖ్యమంత్రి పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. తొలుత యర్రదొడ్డి గంగమ్మ ఆలయం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించారు.

గ్రామంలో మిగిలిపోయిన సిమెంటు రోడ్లను పూర్తి చేయాలని గ్రామస్తులు కోరగా వెంటనే ఎస్టిమేట్లు తయారు చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, డ్రైన్స్ ఏర్పాటు చేయాలని కోరగా, సంబంధిత అధికారులను ఎస్టిమేట్లు తయారు చేయాలని సూచించారు. సాగులో ఉన్నవారికి అసైన్డ్ పట్టాలు ఇప్పించాలని కోరగా అర్హులకు పట్టాలిచ్చేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని వీఆర్‌ఓను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, సర్పంచ్ తోట లక్ష్మీ, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, అగ్రి అడ్వైజరీ బోర్డు జిల్లా మెంబర్ సుధీర్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు రజనీష్‌రెడ్డి, భాస్కర్, సింగిల్ విండో అధ్యక్షుడు ప్రసాద్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

గాండ్లపెంట: మండల పరిధిలోని గాజులవారిపల్లి పెద్దతండాలో మంగళవారం మారెమ్మతల్లికి ఘనంగా దేవర చేశారు. మహిళలు మారెమ్మ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకొన్నారు. బంధుమిత్రులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పాల్గొని మారెమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

శివారు కాలనీలపై ప్రత్యేక దృష్టి



సచివాలయ ఉద్యోగులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: శివారు కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 10వవార్డులో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. వార్డుల్లో డ్రైనేజీ కాలువలను సరిగ్గా శుభ్రం చేయలేదని పలువురు ఎమ్మెల్యేకు విన్నవించగా, ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఇంటిపట్టా వచ్చినా బిల్లులు పడలేదని పలువురు విన్నవించగా.. హౌసింగ్ ఏఈతో మాట్లాడి బిల్లులు త్వరితగతిన పడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెనుజూరు నాగరాజు, సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయి కుమార్, వైఎస్సార్‌సీపీ వార్డు నాయకులు బోయ నరసింహులు, వడ్డె శ్రీనివాసులు, కౌన్సిలర్లు గజ్జల శివ, నాయకులు జాకీర్, సాదిక్, అత్తర్ జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్‌సెంటర్లలోనే వైద్యమందించాలి

ధర్మవరం: పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్లలోనే ఆయా వార్డుల్లోని ప్రజలకు వైద్యసేవలు అందించాలని, అక్కడ లేని వైద్యం ఉంటేనే ప్రభుత్వ ఆసుపత్రికి రోగులను పంపాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సెల్విసాల్మన్, సూపరింటెండెంట్ పద్మలతతోపాటు వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల ఏఎన్‌ఎంలు కూడా ఆయా వార్డుల్లో యుహెచ్‌సీలు ఉన్నాయని అక్కడికి వెళ్లి వైద్యం చేయించుకునేలా చూడాలని తెలిపారు. రాత్రిపూట ప్రభుత్వ ఆసుపత్రి ఔట్‌పోస్టులో కానిస్టేబుల్ ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు.

సైనికుల్లా పనిచేయాలి

• కార్యకర్తలకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపు

ఓడీ చెరువు: ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఓడీ చెరువు మండలం కుసుమవారిపల్లిలో అగ్రి అడ్వైజరీ బోర్డు మండల చైర్మన్ లక్ష్మిరెడ్డి, మండల బూత్ లెవల్ కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి ఇంటికి ఆయన విచ్చేశారు. అనంతరం కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల బూత్ లెవల్ కన్వీనర్‌గా గోవర్ధన్‌రెడ్డి, కో కన్వీనర్లుగా రామమోహన్, మధుసూదన్‌ను నియమించినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేయాలన్నారు. టీడీపీ ఎత్తుగడలను చిత్తు చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీకే ఓటు వేసే విధంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుర్లిదామోదర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్లక్రిష్టారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ ఆనందరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎద్దుల వెంకటరంగారెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, మండల పరిశీలకులు భాస్కర్‌రెడ్డి, నాయకులు అశోక్ రెడ్డి, నాగప్ప, అంజినప్ప, ఇంద్రప్ప, వెంకటరమణ, వెంకటరెడ్డి, రంగారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పరామర్శ

పుట్టపర్తి: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పిచ్చల వెంకటరామప్ప గత శనివారం బుక్కపట్నం మండలం జానకంపల్లి స్వగృహంలో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మంగళవారం వెంకటరామప్ప సతీమణి గౌరమ్మ, కుమారులు మోహన్ రెడ్డి, వెంకటరెడ్డి, మాధవరెడ్డిని పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

• ఇటీవల మృతి చెందిన గొల్ల వెంకటప్ప కుటుంబాన్ని కూడా ఎమ్మెల్యే పరామర్శించారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన జి.నాగిరెడ్డి,వెంకట్రామిరెడ్డిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బుక్కపట్నం సొసైటీ మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, వైటీ రామకృష్ణారెడ్డి, బట్టల కేశప్ప,అమర్‌నాథ్‌రెడ్డి, వైస్ సర్పంచ్ కృష్ణారెడ్డి, దామోదర్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజం నిర్మిద్దాం

తనకల్లు: మలేరియా రహిత సమాజం నిర్మించడమే లక్ష్యంగా ఆరోగ్య సిబ్బంది పనిచేయాలని కొక్కంటి ప్రాథమికారోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక జాతీయ రహదారిపై మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎంపీహెచ్‌ఈఓ ఓబులేసు, సిబ్బంది ఉన్నారు.

ర్యాలీ..

తలుపుల: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం వైద్యాధికారి మున్వర్‌బాష ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రభుత్వ వైద్యశాల వద్ద నుంచి ప్రకాష్ నగర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. నీటి నిల్వ- దోమలకు ఇళ్ల, దోమ పుట్టకూడదు- కుట్టకూడదు, ఇంట్లో దోమల మోత-మనకు జ్వరాల వాత అంటూ నినాదాలు చేశారు.

జాగ్రత్తలు పాటించండి

ధర్మవరం అర్బన్: మలేరియా రాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ సెల్వి సాల్మాన్,సూపరింటెండెంట్ పద్మలత తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మలేరియా నివారణాధికారి జయరాంనాయక్ తదితరులున్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

బత్తలపల్లి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోనే మలేరియాను అంతం చేయవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి తేజశ్రీ అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న డీడీఎంహెచ్‌ఓ సెల్వి సాల్మన్



తనకల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

మలేరియాపై అవగాహన..

నల్లచెరువు: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భం మంగళవారం మండల కేంద్రంలో వైద్య అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.

ఎన్పీకుంట: మలేరియాను తరిమికొడదామని వైద్యాధికారిణి డాక్టర్ షేక్ ఆసియా పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారులు లక్ష్మీనారాయణ, రాఘవేంద్ర, మలేరియా సబ్ యూనిట్ అధికారులు రామాంజులు, బాషా, సూపర్‌వైజర్ గురుదేవి, ఆరోగ్యకార్యకర్త శ్రీధర్, ఆశాలున్నారు.

పరిశుభ్రతతో మలేరియా నివారణ

గాండ్లపెంట: పరిశుభ్రతతో మలేరియాను నివారించవచ్చని వైద్యులు మహేశ్వరమారుతి, బాబాఫక్రుద్దీన్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజులు, సూపర్‌వైజర్లు బాషా, ఉపేంద్రారెడ్డి, నూర్జహాన్, పార్వతమ్మ, ఫార్మసిస్ట్ ప్రకాష్, ఎల్‌టి శారద, ఎఎన్‌ఎంలు, సీఈఓలు, ఆశాలు తదితరులున్నారు.

కదిరిలో ర్యాలీ..

కదిరి టౌన్: కదిరి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వైద్య సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు.

మలేరియా నివారణపై అవగాహన

కనగానపల్లి: పరిశుభ్రత పాటిస్తూ దోమలను తరిమేసి మలేరియాను పూర్తిగా నివారిద్దామని పీహెచ్‌సీ డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. మార్కెట్ సర్కిల్లో మానవహారంగా జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెల్త్‌సూపర్‌వైజర్లు శ్రీనివాసులు, మునిలక్ష్మమ్మ, ధనమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: ముదిగుబ్బలో మంగళవారం ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. డాక్టర్ రాజేంద్ర ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. సీహెచ్‌ఓ సరస్వతమ్మ, హెచ్‌ఈఓ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

బత్తలపల్లి: సీఎం వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆశీర్వదించాలని సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని అప్పరాచెరువు గ్రామంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు వెంకటరంగారెడ్డి, సచివాలయ కన్వీనర్ రాజవీరారెడ్డి, మనోహర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: సోమయాజులపల్లి సచివాలయ పరిధిలోని బొలిగుట్లపల్లి, యర్రజేనుపల్లిల్లో మంగళవారం 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, కన్వీనర్ పోరెడ్డిచంద్రశేఖరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్దారెడ్డి, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

ఉప్పార్లపల్లిలో ..

నల్లచెరువు: ఉప్పార్లపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సూర్యశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.



కరపత్రాలు పంచుతున్న జయరామిరెడ్డి

లబ్ధిదారుల మొబైల్ నుంచి 8296082960కి కాల్ చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో వలంటీర్లు గంగరాజు, మహేంద్ర, గృహ సారథులు అమర్‌నాథ్‌రెడ్డి, హనీఫ్ ఖాన్, లక్ష్మిదేవి, రత్నమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓడీ చెరువు: టీ.కుంట్లపల్లి గ్రామంలో సచివాలయ కన్వీనర్ చంద్రమౌళి, సర్పంచు శ్రీదేవి, సహకార సంఘం ఉపాధ్యక్షులు మధుసూదన నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఇంటింటా ప్రభుత్వ లబ్ధిని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రకాష్ నాయుడు, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ నాయుడు, డీలర్ మధుసూదన్, సోషల్ మీడియా కన్వీనర్ నరసింహులు, రంగప్ప, మనోహర్, కిష్టప్ప, రాము తదితరులు పాల్గొన్నారు.

యర్రవంకపల్లి పంచాయతీకి నాలుగు అవార్డులు

నల్లమాడ: పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని యర్రవంకపల్లికి నాలుగు అవార్డులను ఉన్నతాధికారులు ప్రకటించినట్లు సర్పంచ్ రజనీకాంత్ రెడ్డి తెలిపారు. గ్రామస్తులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్ల సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి సాధించి అవార్డులు పొందినట్లు సర్పంచ్ తెలిపారు. అందరి సహకారంతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు.

'అవకతవకలు జరగలేదు'

ధర్మవరం అర్బన్: అంగన్వాడీ ఉద్యోగ నియామకాలకు ఈనెల 19న నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డబ్బులు తీసుకుని అంగన్‌వాడీ టీచర్, ఆయాల పోస్టులు ఇచ్చారని కొన్ని పత్రికల్లో సత్యదూరమైన వార్తలు రాశారన్నారు. అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని కోరారు.

ఇద్దరి టీచర్లకు బదిలీలు

రాప్తాడురూరల్: ఉమ్మడి జిల్లాలో ఇద్దరు టీచర్లను కోర్టు ఆదేశాలు, కమిషనర్ ఉత్తర్వుల మేరకు అంతర్ జిల్లా బదిలీలు చేశారు. రామకృష్ణను పుట్టపర్తి మండలం ఎనుములపల్లి జెడ్పీహెచ్‌ఎస్, లలితను అనంతపురం రూరల్ మండలం పాపంపేట జెడ్పీహెచ్‌ఎస్‌కు బదిలీ చేస్తూ డీఈఓ సాయిరామ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

రుణాలు రెన్యూవల్ చేసుకోండి

అమడగూరు: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో రుణాలను పొందిన రైతులు రెన్యూవల్ చేసుకోవాలని మంగళవారం బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ జయచంద్ర పేర్కొన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం, 1బీ, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతాబుక్కు, జామీనుదారు జిరాక్స్ ప్రతులను, పాస్‌ఫోటోలను తీసుకురావాలని పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కదిరి అర్బన్: రాచువారిపల్లి తండాకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గోపాల్‌నాయక్ కుమారుడు అరుణ్‌తేజ్‌నాయక్ ఈనెల 24న మృతి చెందాడు. మంగళవారం మృతుని కుటుంబానికి రూ. 10 వేల ఆర్థికసాయాన్ని ఎమ్మెల్యే డా. పీవీ సిద్దారెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో అందజేశారు.

నల్లచెరువు: ఉప్పార్లపల్లి మహబూబ్ బాషకు రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమైంది. చికిత్స చేయించుకొని సోమవారం గ్రామానికి చేరుకున్న విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.బత్తల హరి ప్రసాద్ స్థానిక నాయకుడు రాంకిషోర్ రెడ్డి ద్వారా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

గెస్ట్‌హౌస్ అందుబాటులోకి తెండి

ఎన్పీకుంట: తిమ్మమ్మమర్రిమానులో పర్యాటకుల సౌకర్యార్థం గెస్ట్‌హౌస్‌ను 15 రోజులలోగా అందుబాటులోకి తీసుకురావాలని ఏపీ టూరిజం కార్పొరేషన్ ఎండీకి రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌భార్గవ్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ఎటువంటి అభివృద్ధి చర్యలు చేపట్టారో తెలియజేయాలని ఆదేశించారు. దీనిపై అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు, ఏపీ పంచాయతీ పరిషత్ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజినేయులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ఈ విషయంపై ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం అందించామన్నారు. తిమ్మమ్మ మర్రిమాను సందర్శనకు చాలామంది పర్యాటకులు వస్తుంటారని, గెస్ట్‌హౌస్ అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతుంటారని పేర్కొన్నారు.

వైభవంగా గావుల మహోత్సవం





ప్రత్యేక అలంకరణలో పోతలయ్యస్వామి, గావుల మహోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

కనగానపల్లి: మండలంలోని మామిళ్లపల్లిలో పోతలయ్యస్వామి గావుల మహోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఐదేళ్లకోసారి నిర్వహించనున్న ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పోతలయ్యస్వామి ఆలయంలో తెల్లవారుజామున నుంచి భక్తులు పూజలు చేశారు. ఉదయం గ్రామంలోని వందలాది మంది మహిళలు, యువతులు జ్యోతులు ఎత్తుకొని ఊరేగింపుగా వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షణ చేశారు. అనంతరం స్వామికి బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఇక గావులు పెట్టేందుకు వచ్చిన పోతురాజులు ఉరుముల శబ్దాలకు ఆలయం వద్ద నృత్యాలు చేస్తూ భక్తులకు అలరింపజేశారు. అనంతరం స్వామి కాపులు తెచ్చిన మేకపోతు పిల్లను పోతురాజులు బలి ఇచ్చి రక్తతర్పనం చేశారు. ఎస్ఐ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

కనుల పండువగా అంజన్న రథోత్సవం



రథంలో ఆసీనులైన స్వామి



ఆంజనేయస్వామి రథోత్సవం

తనకల్లు: మండల పరిధిలోని తవళం గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన రథోత్సవం కనుల పండువగా జరిగింది. ప్రత్యేక అలంకరణలో ఉన్న రథంలో స్వామి ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. వేడుకను తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేశారు. ప్రముఖ సినీ ఆర్ట్ డైరెక్టర్ సాహి సురేష్ (కట్టా) కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. భక్తులకు అన్నదానం, హోమాలు, బాజాభజంత్రీలు, కోలాటం ఏర్పాటు చేశారు.

సంక్షిప్త సమాచారం

మందుల వితరణ

కొత్తచెరువు: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సత్యసాయి జిల్లా మేనేజింగ్ కమిటీ మెంబర్ తాళ్లపల్లి బయారెడ్డి దంపతులు మంగళవారం కొత్తచెరువు ప్రభుత్వ ప్రైమరీ ఆసుపత్రికి అత్యవసర మందులను వితరణ చేశారు. తన గురువైన జానకంపల్లికి చెందిన వెంకటరామప్ప జ్ఞాపకార్థం మందులను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్వర్థకుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

పుట్టపర్తి: ఉపాధి కూలీలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పీడీ రామాంజనేయులు అన్నారు. ఆయన మంగళవారం బుక్కపట్నం సమీపంలోని రాంబావి కుంట వద్ద అమృత సరోవర్ పనులను పరిశీలించారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏపీఓ రామకృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జేఎల్ఎంకు తీవ్ర గాయాలు

ధర్మవరం రూరల్: బిల్వంపల్లి వద్ద మంగళవారం తీగలను సరిచేస్తుండగా విద్యుత్ సరఫరా కావడంతో జూనియర్ లైన్‌మెన్ వి. రామాంజినేయులు తీవ్రంగా గాయపడ్డాడు. 108 ద్వారా ధర్మవరం తరలించారు.